క్లుప్తంగా

ఇంటింటికీ కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట: మండలంలోని తొమ్మిది గ్రామాల్లోని 22మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం చెక్కులు అందించారు. మండలంలోని అనంతారం, పెద్దలింగాపూర్, దాచారం, తెనుగువానిపల్లి, అనంతగిరి, తిప్పాపూర్, జంగంరెడ్డిపల్లి, గొల్లపల్లి, సోమారంపేట గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెక్కులను చేతికందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్లి తల్లిదండ్రులకు భారం కావొద్దని, ప్రభుత్వం ద్వారా కళ్యాణలక్ష్మి పథకం ద్వారా సాయం అందిస్తున్నారని అన్నారు. అలాగే అనంతగిరిలో ఎల్లమ్మ సిద్దోగంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పెద్దలింగాపూర్–తిప్పాపూర్ గ్రామాల మధ్య ఉన్న ఒర్రెపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఆయన పరిశీలించారు. జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు, ఎంపీపీ వెంకటరమణారెడ్డి, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నారాయణ, సర్పంచులు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీమల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



స్వామివారి సన్నిధిలో సెస్ చైర్మన్ రామారావు

తంగళ్లపల్లి: మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామంలో ఆదివారం ఉదయం నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో వేద పండితులు చిన్నజీయర్ స్వామి శిష్యుల ఆధ్వర్యంలో మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాని లింగారెడ్డి, ఎంపీపీ పడిగెల మానస, జిల్లా, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాట్ల మధు, వేణుగోపాల్‌రావు, సిరిసిల్ల రూరల్ సీఐ బి.ఉపేందర్, తంగళ్లపల్లి ఎస్సై లక్ష్మారెడ్డి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేణుగోపాలరావు, సర్పంచులు అవినాష్‌రెడ్డి, రమేశ్, ఎంపీటీసీ రాము, మాజీ ఎంపీటీసీ శ్యాగ దేవేందర్, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ రమణారెడ్డి దర్శించుకున్నారు.

సంత్‌గురు రవిదాస్ జయంతి



వేడుకల్లో పాల్గొన్న సంఘం నాయకులు

వేములవాడఅర్బన్: స్థానిక మోచి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంత్‌గురు రవిదాస్ జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి మోచి సంఘం అధ్యక్షుడు ముత్యం పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు బాలయ్య, లక్ష్మీరాజం, రమేశ్, బిక్షపతి, శ్రీనివాస్, రాజేశం, గోపి, చిన్న సాయిలు, మహేశ్ పాల్గొన్నారు.

హంగులున్నా.. నిరుపయోగంగా..

- లక్షలతో నిర్మించిన గ్రామసంత
- దూరంగా ఉందనే సాకుతో వదిలేసిన వైనం
- పాత రేకుల షెడ్డులో క్రయ, విక్రయాలు
- అరకొర సౌకర్యాలతో ఇబ్బంది

ఇల్లంతకుంట: స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో నాలుగేళ్ల క్రితం రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామసంత నిరుపయోగంగా మారింది. ప్రతీ గురువారం నిర్వహించే ఈ వారసంత ఇటు వ్యాపారులకు, అటు వినియోగదారులకు అనుకూలంగా ఉండాలని ఉపాధి హామీ నిధుల ద్వారా అన్ని హంగులతో నిర్మించారు. కాని కేవలం గ్రామానికి దూరంగా ఉందనే సాకుతో ఈ సంతను నిరుపయోగంగా మార్చారు. బస్టాండ్ వద్ద శిథిలావస్థలో ఉన్న రేకుల షెడ్డులోనే అసౌకర్యాల మధ్య కూరగాయలు విక్రయిస్తున్నారు.



నిరుపయోగంగా ఉన్న గ్రామసంత

అన్ని హంగులతో గ్రామ సంత

16 మంది వ్యాపారులు కూర్చొని అమ్ముకోవడానికి సెంబర్లతో ఒక పెద్ద ప్లాట్‌ఫారమ్, వ్యాపారస్తులు, రైతులు సామాన్లు, కూరగాయలు పెట్టుకునేందుకు అనుకూలంగా 14 మంది కూర్చునేందుకు వీలుగా మరో ప్లాట్‌ఫారమ్ నిర్మించారు. పురుషులు, స్త్రీల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లు, బాత్రూంలు నిర్మించారు.

ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ..



ఇరుకుగా ఉన్న గ్రామసంత

గ్రామసంతను రెండేళ్ల క్రితం మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభించారు. గ్రామసంత నిర్మించిన తరువాత వ్యాపారులు, రైతులు యార్డులో విక్రయించాల్సి ఉండగా ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న రేకుల షెడ్డులోనే రైతులు, వ్యాపారస్తులు కూరగాయలు అమ్ముకుంటున్నారు. ఇక్కడ మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవు. కూరగాయలు భద్రపరుచుకునేందుకు అవకాశం లేదు. ప్రహరీ లేకపోవడంతో పశువులు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అలాగే ఇరుకైన ప్రదేశంలో కొనుగోలుదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామ సంతను వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రామపంచాయతీకి అప్పగించాం



గ్రామసంత షెడ్డును నిర్మించి గ్రామపంచాయతీకి మూడేళ్ల క్రితమే అప్పగించాం. రైతులు, వ్యాపారస్తులు ఈ గ్రామసంత షెడ్డులోనే కూరగాయల విక్రయాలు జరపాలి.

– చంద్రయ్య, ఏపీవో

గిరాకీ రావడం లేదని మార్చాం



గ్రామసంత షెడ్డులోనే కూరగాయలు విక్రయించాలని చెప్పినా, కొన్నాళ్లు విక్రయించారు. గిరాకీ కావడం లేదని వ్యాపారులు చెప్పడంతో బస్టాండ్ ప్రాంతంలోని రేకుల షెడ్డులోకి మార్చాం.

– భాగ్యలక్ష్మి, సర్పంచ్, ఇల్లంతకుంట

అధికారులు స్పందించాలి



గ్రామసంత షెడ్డు అన్ని హంగులతో నిర్మించారు. వినియోగదారులకు సౌకర్యంగా ఉంది. అధికారులు స్పందించి గ్రామసంతను అక్కడికే తరలించాలి.

– పసుల వెంకటి,

నియామకం

బంజారా సంఘం జిల్లా కార్యవర్గం

సిరిసిల్లటౌన్: రాజన్న సిరిసిల్ల జిల్లా బంజారా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అజమీరా రాజునాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోతు నరేశ్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతినాయక్, ఉపాధ్యక్షుడిగా గురుబాబు నాయక్‌ను ఎన్నుకున్నారు.

సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ కమిటీ

సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనగర్ సురేశ్‌నాయక్, కోకన్వీనర్ రాజునాయక్, నరేశ్‌నాయక్ భ్యూరెడ్డినాయక్‌ను ఎన్నుకున్నారు. వీరికి జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టీఎస్‌టీటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లకావత్ శర్మన్ నాయక్, నాయకులు ఈర్యనాయక్, భూక్య మోహన్ నాయక్ పాల్గొన్నారు.

శాలివాహన సంఘం మండల కమిటీ

కోనరావుపేట: మండల శాలివాహన సంఘం అధ్యక్షుడిగా వంగెపెల్లి పర్శరాములు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఇద్దగిరి రవి, గుమ్మడిదార దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా వంగెపెల్లి దేవరాజు, కోశాధికారిగా బిక్కనూరి భూమలింగం, ప్రచార కార్యదర్శిగా వంగెపెల్లి రామచంద్రం, ముఖ్య సలహాదారులుగా ఎనగందుల రాజయ్య, సలహాదారుడిగా వంగెపెల్లి శోభన్, కార్యవర్గసభ్యులుగా శ్రీనివాస్, నారాయణ, లింగం, రాములు, చంద్రయ్య, రవి, శ్రీనివాస్ ఎన్నుకున్నారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా జంగం వంశీ

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండల బీజేవైఎం అధ్యక్షుడిగా నూకలమర్రికి చెందిన జంగం వంశీని నియమించినట్లు మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి రవికిషోర్, అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు, కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల పట్టణంలోని 30వ వార్డులో శ్రీ హనుమాన్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో యజ్ఞయాగాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, టీఎస్‌పీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్ ఉత్సవ మూర్తులను దర్శించుకున్నారు. అలాగే 29వ వార్డులో మోచి సంఘం ఆధ్వర్యంలో గురువు రవిదాస్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, కరీంనగర్ మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ గుగులోతు రేణ, కౌన్సిలర్ సభ్యులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలకు హాజరైన చైర్‌పర్సన్ జిందం కళ



బోనమో పోచమ్మ

వీర్నపల్లి: మండలం భూక్య తండా పరిధిలోని రాశిగుట్టతండాలో మహిళ గిరిజనులు పోచమ్మ బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళ గిరిజనులు బోనాలను అందంగా అలంకరించి బైండ్లోల్ల డోలు చప్పుళ్లు, ఆట పాటలతో పోచమ్మ ఆలయం వద్దకు ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించారు. పాడి పంటలు, పశువులు చల్లగా ఉండాలని మొక్కుకున్నారు.

బీజేపీ బలోపేతానికి బూత్ స్థాయి కీలకం

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్

బోయినపల్లి: క్షేత్రస్థాయిలో బీజేపీ బలోపేతానికి బూత్‌స్థాయి అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలే కీలకమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశ్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావాలంటే ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉదారి నర్సింహచారి, ఐల మహేశ్‌కృష్ణ, చెన్నాడి రాజిరెడ్డి, సారంపెల్లి రాజు, బోగోజి గంగాధర్‌చారి, ఎడపెల్లి పర్శరాములు, అనీల్, భూంరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బండ మల్లేశ్‌యాదవ్

యాసంగికి నాణ్యమైన విద్యుత్ సేవలు

ముస్తాబాద్: రైతన్నలకు యాసంగి సాగులో నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అన్నారు. మండలంలోని కొండాపూర్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. రైతులకు 24 గంటల కరెంట్ అందించడంతో పాటు లోవోల్టేజీ సమస్యలు లేకుండా చూస్తున్నామన్నారు. సెస్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే 24 గంటల్లోనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ అందిస్తున్నామని, మిడిల్ పోల్స్ కూడా వేస్తున్నామని తెలిపారు. ఎంపీపీ శరత్‌రావు, జెడ్పీటీసీ నర్సయ్య, రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్‌రావు, సర్పంచ్ లక్ష్మి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కిషన్‌రావు, ఏతు మహేశ్, తదితరులు పాల్గొన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన అంజిరెడ్డి

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- వైఎస్సార్‌టీపీ జిల్లా ఇన్‌చార్జి చొక్కాల రాము

కోనరావుపేట: విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమవుతున్నారని వైఎస్సార్‌టీపీ జిల్లా ఇన్‌చార్జి చొక్కాల రాము అన్నారు. కోనరావుపేటలో ఆదివారం మాట్లాడుతూ మండల కేంద్రంలో దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలలో ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. కళాశాల, ఆదర్శ పాఠశాల విద్యార్థులకు సమయానుకూలంగా బస్సు సౌకర్యం లేదని, జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి ఏళ్లగడుస్తున్నా అమలు చేయడం లేదన్నారు. కోనరావుపేటలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇప్పటికీ నెరవేర్చలేదని, దీంతో చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయన్నారు. ఆయనతో పాటు మండల నాయకులు కదిరె అనిల్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాము

ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం

కోనరావుపేట: మండలంలోని బావుసాయిపేటలో గ్రామ శివారులోని ఆలయంలో శ్రీవేంకటేశ్వర కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సర్పంచ్ కెంద గంగాధర్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ పెద్దలు చీటి రామారావు, సుధాకర్‌రావు, ప్రభాకర్‌రావు, గంగారావు, గిర్ని రామారావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ పిరోజ్‌పాషా, సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థుల ప్రతిభ



కరాటే సర్టిఫికెట్లు అందజేస్తున్న మాస్టర్లు

వేములవాడ: కరీంనగర్‌లో ఆదివారం గోజిరాయి నిర్వహించిన 9వ నేషనల్ కరాటే టోర్నమెంట్‌లో వేములవాడకు చెందిన స్పార్క్ కుంగ్‌ఫూ కరాటే విద్యార్థులు తమ ప్రతిభను కనబరచి పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ గగ్గిరి దివ్య తెలిపారు. టీఎన్‌జీవోస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ పోటీల్లో లత, కావ్య, శరత్‌చంద్ర, సంజన, ఆర్లవ్, మన్విత, మంజునాథ్, శ్రీహర్ష, హంసిని, రోష్ని పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్లు, వేములవాడలోని ప్రముఖులు అభినందించారు.

గెలుపే లక్ష్యంగా పోరాడాలి

తంగళ్లపల్లి: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పోరాడాలని మండల అధ్యక్షుడు సురువు వెంకట్ అన్నారు. స్థానిక ఫంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించిన పార్టీ మండల స్థాయి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీని గద్దె దింపి అసెంబ్లీపై బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గజభీంకార్ చందు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు, మహిళా మోర్చ అధ్యక్షురాలు కోడం భవితతో పాటు పలువురు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

వీర్నపల్లి: మండలం అడవిపదిర గ్రామం ముఖ్య కూడళ్లలో అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్, అంబేడ్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని సర్పంచ్ ఎడ్ల సాగర్‌కు గ్రామస్తులు ఆదివారం వినతిపత్రం అందజేశారు. త్వరలోనే విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు.

మాటల వరకేనా..?

- మండల సమావేశాలకు ఎప్పుడూ గైర్హాజరే
- నోటీసులు పంపిస్తామంటూ తీర్మానాలు, ఆపై పట్టించుకోని వైనం
- ఆయా శాఖల అధికారుల పద్ధతి మారాలంటున్న మండల సభ్యులు

తంగళ్లపల్లి: మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సమస్యలపై చర్చించి, అందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసుకునే మండల సర్వసభ్య సమావేశాలు తూతూ మంత్రంగా సాగుతున్నాయి. కొన్ని శాఖల అధికారులు మాత్రం ఈ సమావేశాలకు గైర్హాజరు కావడంతో, ఆ శాఖల సమస్యలు చర్చించేందుకు వీలు లేకుండా పోతోందని సభ్యులు భావిస్తున్నారు. కాగా గైర్హాజరవుతున్న ఆయా శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామని, వారికి నోటీసులు జారీ చేస్తామని సభలో తీర్మానం చేసినా వాటిని అమలు పర్చడంలో మండల పరిషత్ తాత్సారం చేస్తోందని సభ్యులు అంటున్నారు.



తంగళ్లపల్లి మండల సర్వసభ్య సమావేశం (ఫైల్)

చిక్కరు.. దొరకరు..

మండల సర్వసభ్య సమావేశాలకు హాజరుకావడం వల్ల ఆయా శాఖల పనితీరు, సమస్యల పరిష్కారానికి వీలుంటుంది. కాని వారు సమావేశాలకు ప్రతీసారి ఎందుకు హాజరు కాకపోవడానికి గల బలమైన కారణాలు ఏమిటో తెలియదు. అలాగే ఈ శాఖల అధికారులు కనీసం వారి కార్యాలయంలో సైతం అందుబాటులో ఉండడం లేదని సభ్యులు ఆరోపించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని సమావేశాలకు హాజరై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని హితవు పలికారు.

తీరు మారాలి

మండల సర్వసభ్య సమావేశంలో అత్యధికంగా డుమ్మా కొడుతున్న శాఖల్లో ముఖ్యంగా అటవీ, ఎక్సైజ్, ఫిషరీస్, ఆర్టీసీ, ఇరిగేషన్ శాఖల వారు ముందు వరుసలో ఉన్నారు. ఐసీడీఎస్ అధికారులు కాకుండా సిబ్బంది మాత్రమే హాజరవుతున్నారు. ఆయా శాఖల బాధ్యులు హాజరుకావాలని నోటీసులు ఇచ్చినా స్పందన లేదని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తెలిపారు. జిల్లా అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తేనే వీరి తీరు మారుతుందని భావిస్తున్నారు.

సమస్యలు ఎవరికి చెప్పాలి?



ప్రతి మండల సర్వసభ్య సమావేశానికి కొన్ని శాఖల అధికారులు హాజరుకావడం లేదు. సమావేశానికి వెళ్లి సమస్యలను ఎవరికి వివరించాలి. ఈ పద్ధతి సరైంది కాదు. అధికారుల తీరు మారాలి.

– కొయ్యడ రమేశ్, సర్పంచ్, సారంపల్లి

చర్యలు తీసుకోవాలి



మండల సర్వసభ్య సమావేశం జరిగేదే మూడు నెలలకు ఒకసారి, వీటికి కూడా అధికారులు హాజరు కాకపోవడం పద్ధతి కాదు. ప్రజల సమస్యలు పట్టించుకోని అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.

– బైరినేని రాము, ఎంపీటీసీ చిన్నలింగాపూర్

నోటీసులు ఇవ్వాలని ఆదేశించాం



ప్రతిసారి సమావేశాలకు డుమ్మా కొడుతున్న అధికారులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించా. మళ్లీ ఒకసారి పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటాం. మొండిగా వ్యవహరిస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం.

– పడిగెల మానస, ఎంపీపీ, తంగళ్లపల్లి

శివాలయ నిర్మాణానికి విరాళం

కోనరావుపేట: మండలం మరిమడ్లలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి దండు లక్ష్మణ్ రూ.10,116 విరాళం అందించినట్లు సర్పంచ్ అశోక్ తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన పర్వతనేని రవీందర్‌రావు–లావణ్య దంపతులు రూ.16 వేలను అందజేశారని తెలిపారు.

సెస్ డైరెక్టర్‌కు సన్మానం

వీర్నపల్లి: మండల సెస్ డైరెక్టర్‌గా ఎన్నికైన మాడుగుల మల్లేశంను గత సెస పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సెస్ సమస్యలు లేకుండా చూడాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలన్నారు.

క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్‌లు

బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామ క్రికెట్ క్రీడాకారులకు గ్రామ వార్డు సభ్యుడు దయ్యాల మహేశ్ ఆదివారం టీషర్ట్‌లు వితరణగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిందం రమేశ్, బుర్ర సోము, పీఈటీ సంతోష్, క్రీడాకారులు పాల్గొన్నారు.